సాయంత్రం కోసం మధ్యాహ్నం నుండే ఎదురుచూస్తోంది నిర్మల. ఎక్కడి వస్తువులను అక్కడే పడేస్తాడంటూ భర్త సార్ని విసుక్కుంటూ ఇంటినంతా సర్దుకుపోతోంది.

యంత్రంలా కదలాడుతున్న ఆమె హడావుడిని చూసి ఇల్లంతా ఆశ్చర్యంతో కళకళలాడుతోంది.

అంతకుముందే తన మిత్రుడు, చిరకాల ఆప్తుడైన అనురాగ్ ఫోన్ చేశాడు. ఇంటికి వస్తానన్నాడు.

చాలాకాలం తర్వాత వస్తున్న స్నేహితుడి కోసం ఎదురు చూస్తూ ఇల్లంతా సందడిగా

# ఫ్రెండ్స్






**పుల్లి గిరిధర**

తిరుగుతోంది. కాలం చక్రాలను తగిలించుకొని పరిగెట్టింది ఆ పూటంతా.

సాయంత్రం రానే వచ్చింది.

ఎదురు చూసిన సమయం ఎదురుగానే వుంది. ఏ క్షణంలోనైనా వచ్చే అనురాగ్ కోసం ఆత్రంగా ఎదురు చూస్తూ, ఏమీ తోచక నిశ్శబ్దంగా కూర్చుని వుంది నిర్మల.

చీకటిని చీల్చే మెరుపులా కాలింగ్ బెల్ మ్రోగగానే ఒక్క ఉదుటున పరుగెత్తింది తలుపు వైపు. ఆ చిరుక్షణంలో ఎన్నో ఆలోచనలను, జ్ఞాపకాలను ఒక్కసారిగా తిరగేసింది.

★★★

''తను చదువుకునే రోజుల్లో మొత్తంగా జ్ఞాపకముంచుకుని ఇష్టపడే వ్యక్తి అనురాగ్. తనకన్నా వయసులో చిన్నవాడయినా అతనిలో ఇమిడిన సకల సద్గుణాలను చూస్తూ ఎప్పుడూ ముచ్చటపడేది. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ ఏది అవసరమయినా సాయం చేసేవాడు. తన కోసమే కాదు, ఎవ్వరడిగినా అంతే. ఒక్కోసారి తనని చూస్తే జాలివేసేది. ఎంత ఓపికో!

నిజం చెప్పాలంటే ఎప్పుడూ అతని గురించే ఆలోచించేది. ఒక్కోసారి అనిపించేది ప్రేమిస్తున్నానా ఏమిటని.

కానీ అనురాగ్ని చూసేసరికి ఆ విషయమే

గుర్తుండదు. మాట్లాడుతూ చూస్తూనే వుండేది.

పేరుకు తగ్గ అనురాగం, ఆప్యా యత అతడి నుండి లభించేవి. అందుకే అనురా అంటే చెప్ప లేనంత ఇష్టం. జీవితంలో ఇటువం భర్త రావా లనుకునేది.

కాని తనని ఓ ఫ్రెండ్‌లా వించేవాడు తప్పా ఇతరత్రా ఏమీ మాట్లాడే ిడు కాదు అనురాగ్.

★★★

చిరునవ్వుతో, ఉత్సాహంతో లుపు తెరి చింది.

ఎదురుగా సాగర్.

''ఏంటి అంత హుషారుగా వు న్నావ్, ఏంటి విషయం'' అంటూ లోపలికి నడి డు.

ఊహించని ఆ పరిణామానికి తడబడిపో యింది. ఏం చెప్పాలో తోచలేదు. సలు సాగర్ వస్తాడని గుర్తేలేదు. తన ఫ్రెం అదీ ఒక మగాడు వస్తున్నాడంటే ఏమను కుంటాడు? అయినా..''నా ఫ్రెండ్ వస్తున్నాడు' అని చెప్పే సింది తక్కున.

భర్త ముఖంలో రంగులు మా ా నవతరం వాడు కదా అవి కన్పించకుండా దా ప్రయత్నం చేస్తూ ''ఓహో అలాగా!'' అ న్నాడే తప్పా ఇంకా ఏమీ పొడిగించలేదు.

కాఫీ తీసుకొస్తానంటూ తను వంటింట్లోకి వెళ్ళింది. కామా పెట్టిన ఆ జ్ఞాప లను మళ్ళీ మొదలెట్టింది తిరగేయడం.

★★★

''చదువుకి స్వస్తి పలికి పెద్ద కుదిర్చిన సంబంధాన్నే చేసుకుంది నిర్మ పెళ్ళికాక ముందు అప్పుడప్పుడూ ఉత్తరాల రాసే అను రాగ్ పెళ్ళయ్యాక మానేశాడు. తి పుట్టినరో జుకు గ్రీటింగ్ పంపే తను పెళ్ళయ ్యక పెళ్ళిరో జుకి మాత్రం గ్రీటింగ్ పంపడం మొదలుపె ట్టాడు. సాగర్ ఎవరతనూ అని అడిగితే తన క్లాస్‌మేట్ అని చెప్పేది అంతే. అంతకు మించి వివరాలు చెప్పేది కాదు.

ఇప్పుడెక్కడున్నాడో ఏమో! తన గురించి ఎప్పుడైనా ఆలోచిస్తాడా! ఒక వేళ పెళ్ళైందేమో! అతడి భార్య నాలా వుంటుందా లేదా ఇంకా అందంగా వుంటుందా!

ఇలాంటి ఆలోచనలే వస్తుండేవి అనురాగ్ తనకు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా.

అందరిలా తనూ సంసార చట్రంలో పడిపో యింది. మంచి భర్త దొరికాడన్న సంతోషమే కాని, రోజులన్నీ మామూలుగానే గడిచిపోతు న్నాయి. ఎవరయినా ఉద్యోగం చేసే ఆడవా ళ్ళను చూస్తే తనకూ చేయాలన్పించేది. తరు వాత మామూలే ఆ విషయమే గుర్తుండేది కాదు. అయినా అంత శ్రమ అనవసరం అనిపిం చేది, సర్దుకుపోయేది.

★★★

''నిమ్మీ! నిమ్మీ!'' అంటూ తన భర్త కేకలు వినబడగానే ఆ జ్ఞాపకాలను వంటింట్లోనే వది లేసి బయటికి వచ్చింది. ''మీ ఫ్రెండ్ వచ్చినట్లు న్నాడు చూడు'' అంటూ గుమ్మంకేసి తలూపి పేపర్లో తల దూర్చాడు సాగర్ తనకేమీ పట్టన ట్లుగా. అతడి ప్రవర్తన వళ్ళు మండుతున్నా తమాయించుకుంది.

అనురాగ్ లోపలికి వస్తూ తనే ముందుగా ''ఏమక్కయ్యా బాగున్నావా!'' అంటూ పలక రించాడు.

ఆ పిలుపు విని క్షణకాలం అయోమయంలో పడిపోయింది.

ఎప్పుడూ నిమ్మీ అనో, నిర్మలా అనో పిలిచే అనురాగ్ అక్కయ్యా అని సంబోధించడం ఊహించలేనిది. ''ఆ బాగున్నాను, నీవెలా వున్నావు'' అంటూ కుశల ప్రశ్నలు వేసింది.

భర్తని సాగర్‌కి పరిచయం చేసి వంటింట్లోకి వెళ్ళింది.

మధ్య మధ్యలో వాళ్ళ నవ్వులూ వినబడుతు న్నాయి. తన భర్త అలా మాట్లాడుతున్నందుకు సంతోషం అనిపించింది. అనురాగ్ తనని అలా అక్కయ్యా అని పిలవడం వల్ల కలిగిన ప్రభావం అదని తెలుస్తూనే వుంది. అనురాగ్ అలా ఎందు కన్నాడో అర్థమయ్యింది. ఒకవేళ తనని మునుప టిలా పేరుపెట్టి పిలిచి వుంటే సాగర్ ఇలాగే మెలి గేవాడా? అనుకుంది.

ఒక్క క్షణంలో సాగర్ మనస్తత్వాన్ని అంచనా వేసి చూపిన సమయస్ఫూర్తికి మరో మారు ముచ్చటపడిపోయింది.

అయినా ఇప్పుడు తను ఒంటరి కాదు. సంఘంలో తను ఓ మధ్యతరగతి ఇల్లాలు. ఎవరూ వేలెత్తి చూపే కుటుంబం కాదు తనది. మామూలు ఇల్లాలు. ఒకరికి భార్య.

అందుకే అనురాగ్ అలా పిలవడం సమంజ సంగా తోచింది.

సమాజం ఎంత పురోగమనాన్ని సాధిస్తున్నా ఇలాంటి కొన్ని విషయాలలో ఇంతే, మార్పు రాదు.

ఇద్దరి స్నేహితుల మధ్య స్నేహబంధం తప్ప ఇంకేం వుంటుంది. ఆ బంధమే ఇప్పుడు చెప్పు కోడానికి అక్కా తమ్ముడి బంధంగా మారింది. ఆ పిలుపుతో తనకో తోడు దొరికిందన్న సంతోషం కలిగింది నిర్మల మదిలో. అంతకు మించి ఏం కావాలి! ఆనందం కలిగినా, బాధలు రేగినా పంచుకోడానికి ఏ సోదరుడిలాంటి ఫ్రెండ్ ఉన్నాడనే సంబరం ఒక ఫ్రెండ్ వస్తున్నా డని తెలిసిన సమయంలో పొందినదానికంటే ఎక్కువే అనిపించింది.

అందుకే, ఆమె మనసు ఇప్పుడు ఎంతో ప్రశాంతంగా, నిర్మలంగా వుంది.

★




